జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 12 | డిసెంబర్ | 2025 ♦ పేజీలు : 3

## కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

» ఏరియా జీఎం షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 11 – ప్రజాజ్యోతి:** ఈ వార్షిక సంవత్సరం 2025-26 లో కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో ఈనెల 16 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను, క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలను సంబంధిత అధికారులు ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, ఎజిఎం(సివిల్)సిహెచ్ రామకృష్ణ ,ఇతర అధికారులు, క్రీడాకారులతో కలసి పరిశీలించడం జరిగింది. కంపెనీ లెవెల్

మిగతా 2 లో...

## ముగిసిన తొలి దశ పోలింగ్

- పంచాయితీ ఎన్నికల ఫలితాల విడుదల
- మండల వ్యాప్తంగా 81.58% పోలింగ్ నమోదు




**చర్ల, డిసెంబర్ 11:(ప్రజా జ్యోతి ):** తెలంగాణలో మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా చర్ల మండలంలో ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి .ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ కు మండలవాసులు ఓటు హక్కు వినియోగించుకుంటానికి బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాగగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగినది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట చర్ల మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ పోలింగ్ కేంద్రానికి వచ్చి పోలింగ్ సరళిని పరిశీలించారు . మండలంలో ఒంటిగంట వరకు సాగిన పోలింగ్ సాగింది . చర్ల మండల వ్యాప్తంగా 26 పంచాయతీలకు 81. 58 శాతం పోలింగ్ నమోదు అయినది ఎంపీడీవో ఈదయ్య తెలియజేశారు .మండల వ్యాప్తంగా 232 వార్డులకు ,26పంచాయితీ సర్పంచ్ ఎన్నికల ఓట్లు లెక్కింపును ప్రారంభించారు .చర్ల మేజర్ పంచాయతీ ఓట్ల లెక్కింపు పాత చర్లలోని

మిగతా 2 లో...





## పాల్వంచలో హోరెత్తిన...
# బీఆర్ఎస్ ప్రచారం

- వనమా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు ప్రజల్లో ఉత్సాహం.

**పాల్వంచ(టౌన్),డిసెంబర్ (ప్రజా జ్యోతి):** పాల్వంచ మండలంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ మంత్రి,కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం హోరెత్తింది. మేళతాళాలతో,డప్పు వాయిద్యాలతో వనమా బృందానికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.తోగూడెం గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకా రమేష్,దంతలబారు బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కేలో రమేష్ గెలుపును పురస్కరించుకుని వనమా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

**“అభివృద్ధి మాదే –అందుకే ఓటు అడిగే హక్కు మాకే” – వనమా.**

ప్రజా సభలో మాట్లాడిన వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,వాటర్ ట్యాంకులు,తండాలకు రోడ్లు,ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామానికి 10 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. “కేసీఆర్ హయాంలోనే తెలంగాణ పల్లెలు సస్యశ్యామలమయ్యాయి.కొత్తగూడెం ప్రజల ఆశీర్వాదంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా

మిగతా 2 లో...

### ఈనెల 14న పాల్వంచ మండలంలో
## 36 గ్రామపంచాయతీలకు ఎన్నికలు

- 36 లో నాలుగు ఏకగ్రీవం
- పాండురంగాపురం ఒక గ్రామ పంచాయతీలో నిలిచిన ఎన్నికలు
- సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు
- మండలంలో చుక్క_ ముక్క_ మద్యం హవా
- గుట్టు చప్పడుగా ఓటర్లకు డబ్బులు పంపిణీ
- ఓటుకు 2000 పై మాటే
- కొన్ని గ్రామపంచాయతీలలో గెలుపు మాదే అంటూ అభ్యర్థుల సంబరాలు




2 లో...

## సింగరేణి డే వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 11 – ప్రజాజ్యోతి:** సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారము నాడు కార్పొరేట్ పరిధిలోని అధికారులతో ఈనెల 23న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సి ఎస్ ఆర్ జి.వి.కిరణ్ కుమార్ సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా ఈనెల 23న కార్పోరేట్ పరిధి లోని

మిగతా 2 లో...

## జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ గా సింగరేణి రెస్క్యూ జట్లు

- అభినందనలు తెలియజేసిన సీఎండీ ఎన్.బలరామ్



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 11 – ప్రజాజ్యోతి:** నాగ్పూర్ లో జరిగిన ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలలో పురుషుల జట్టు ఛాంపియన్ షిప్ తో పాటు మహిళల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి మొత్తం మీద 20 బహుమతులను కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయమని ఇదే స్ఫూర్తితో త్వరలో జాంబియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు తమ సత్తా చాటాలని సీఎండీ ఎన్.బలరామ్ తన అభినందనలు తెలిపారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సింగరేణి రెస్క్యూ టీం జట్లతో మాట్లాడి అభినందనలు తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థ లో ఏర్పాటు చేసిన మహిళా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సింగరేణి ప్రతిష్టను దేశ వ్యాప్తం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి సింగరేణి రెస్క్యూ జట్లు సాధించిన విజయాలను వివరించారు. 54వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి మెన్స్ టీం మొదటి బహుమతిని మరియు ఛాంపియన్షిప్ ను, మహిళా జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించిందని, ఇంకా పురుషుల జట్టు రెస్క్యూ రిలే లో థియరీలో, ఫస్ట్ ఎయిడ్ లో రెస్క్యూ అండ్ రికవరీలో ప్రథమ స్థానాన్ని సాధించిందని వివరించారు. సింగరేణి మహిళా జట్టు ఫస్ట్ ఎయిడ్ లో ప్రథమ స్థానాన్ని సాధించడంతోపాటు వివిధ విభాగాల్లో ఇతర బహుమతుల్ని సాధించిందని అలాగే ఉత్తమ రెస్క్యూవర్ గా సింగరేణికి చెందిన గాయత్రి చల్లా ప్రథమ బహుమతిని సాధించిందని ఉత్తమ కెప్టెన్ గా కృష్ణవేణి బహుమతిని అందుకున్నారని పేర్కొన్నారు. మొత్తం 36జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయని, వీటిలో సింగరేణి జట్టు మొత్తం మీద అత్యధికంగా 20 బహుమతులను సాధించటం చరిత్రలో ఇదే ప్రథమం అని పేర్కొన్నారు. అలాగే బహుమతులు పొందిన అందరినీ ఆయన ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ బి.వెంకన్న, జనరల్ మేనేజర్ కో–ఆర్డినేషన్ శ్రీ టి.శ్రీనివాస్ రెస్క్యూ జట్టు సభ్యులను అభినందించారు. అలాగే వారికి మెడల్స్ బహుకరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వర్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**టేకులపల్లి,డిసెంబర్11,ప్రజాజ్యోతి:** గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవానాయక్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముఖ్య నాయకులకు, ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీపై మొదటి నుంచి బురదజల్లే ప్రయత్నంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిష్టానం పెద్దలు అదే పనిలో ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల గుండెల్లో,రైతుల గుండెల్లో నిలిచిపోయిందని ఆయన అన్నారు. ఒక్కొక్క సమస్యలున్న గ్రామాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య నేరుగా వాటిని పరిష్కరించి అభ్యర్థులు గెలిపించే పనిలోనే ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రెడ్డియా నాయక్, చింత కళ్యాణ్, వీరభద్రం,అర్జున్ రావు, మధు రెడ్డి, జాటోత్ కిరణ్, నల్లమోతు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో హోరెత్తిన బీఆర్ఎస్ ప్రచారం.

(మొదటి పేజీ తరువాయి...)

సేవ చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీర్చిదిద్దాను'' అన్నారు.వనమా మాట్లాడుతూ, "నేను నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించడమే అభివృద్ధికి మద్దతు తెలిపినట్లే" అని ప్రజలను కోరారు.

**"ప్రతి పేదరికోడికి ఇల్లు – ప్రతి గ్రామానికి అభివృద్ధి"**

వనమా తన పాలనలో చేసిన కీలక అభివృద్ధి కార్యక్రమాల ను వివరించారు, నియోజకవర్గంలో ఒక లక్ష పేదలకు ఇళ్లు నిర్మించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు,వీధి లైట్లు,పారిశుద్ధ్యం, మంచినీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు.పాండురంగాపురం,యానం బైలు, దంతలబారు,పేట చెరువు ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.

**"నేను టూరిస్టు కాను... ప్రజాసేవకుడిని" – వనమా....**

"ఎవరెన్ని కుట్రలు చేసినా, నేను చేసిన అభివృద్ధి వారికి సమాధానం. చివరి రక్తబొట్టు వరకు ప్రజాసేవ చేస్తాను" అని వనమా పేర్కొన్నారు.ప్రముఖ నాయకులు హాజరు,ఈ ప్రచార కార్యక్రమంలో వనమా రాఘవేందర్,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి,నాయకులు రమణ మూర్తి నాయుడు,కో–ఆపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు తాంపల్లి కనకేష్,మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల,తెలంగాణ సురేష్,వాసుమల్ల గౌతం, పోలిపైన వీర్రాజు,కన్నయ్య,కాకర్ల మల్లయ్య,ఎల్లరాజు,పోలిపైన శ్రీనివాసరావు,పాత పాల్వంచ డీఆర్ కే తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన తొలి దశ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి...)

బాలికల ఉన్నత పాఠశాలలో మేజర్ పంచాయతీలోని 16 వార్డులకు ఓట్లు లెక్కింపు కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

**చర్ల మండలం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వారి వివరాలు:** 1.పులిగుండాల సర్పంచ్ గా మిడియం.లక్ష్మీ కాంగ్రెస్, 2, పెద్దిపల్లి సర్పంచ్ గా కణితి. రామకృష్ణ గారు కాంగ్రెస్, 3, కుర్నపల్లి సర్పంచ్ గా శ్యామల తిరుపతి రావు సిపీఐ, 4, గొంపల్లి సర్పంచ్ గా చారుశీల అశోక్ కాంగ్రెస్, 5, పూసుగుప్ప సర్పంచ్ గా కాక. సావిత్రి స్వతంత్ర అభ్యర్థి, 6, కేశవాపురం సర్పంచ్ గా కాపుల. శారద కాంగ్రెస్ , 7, ఉప్పరిగూడెం సర్పంచ్ గా సోయం. నాగలక్ష్మి బీఆర్ఎస్ , 8, తిప్పాపురం సర్పంచ్ గా నూప సునీత సిపీఐ , 9, కొత్తపల్లి సర్పంచ్ గా ఉప్పట్ల నాగలక్ష్మి బీఆర్ఎస్ , 10, కుదునూరు సర్పంచ్ గా కుంజా కమల బీఆర్ఎస్ , 11, పెదముసిలేరు సర్పంచ్ గా బెండబోయిన సుహాసిని బీఆర్ఎస్ , 12, సికత్తిగూడెం సర్పంచ్ గా ఇర్ప ఉమ కాంగ్రెస్ , 13,లింగాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా జి మంగ గెలుపు కాంగ్రెస్, 14,మొగళ్ళపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కుప్పా సత్యవతి గెలుపు కాంగ్రెస్, 15,బోదనెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా వంజం సింగయ్య గెలుపు స్వతంత్ర, 16, లక్ష్మీకాలనీ సర్పంచ్ గా పూనెం జోగమహాలక్ష్మి గెలుపు. కాంగ్రెస్, 17, గొమ్ముగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కణితి రమాదేవి గెలుపు కాంగ్రెస్ ఓ వర్గం మద్దతు తో 18,తేగడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా జమ్ముల మురళీకృష్ణ గెలుపు బీఆర్ఎస్, 19,సత్యనారాయణ పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా చిక్కాల గౌతమి గెలుపు కాంగ్రెస్, 20,సుబ్బంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాక. సత్యనారాయణ గెలుపు బీఆర్ఎస్, 21,కలివేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తెల్లం. లక్ష్మణరావు గెలుపు కాంగ్రెస్, 22,కొయ్యూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాక రాజు గెలుపు కాంగ్రెస్, 23, చిన ముసిలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా శ్యామల సీత గెలుపు కాంగ్రెస్, 24, దేవరపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తెల్లం సుజాత గెలుపు. స్వతంత్ర. సమాచారం ప్రకారం చర్ల మండలంలో 26 మంది సర్పంచ్ అభ్యర్థులలో 24 మంది గెలుపొందిన అభ్యర్థుల వివరాలు తెలియజేయగా ఆర్ కొత్తగూడెం, చర్ల మేజర్ పంచాయతీ ఫలితాలు వెలువడాల్సి ఉన్నది. ఆర్ కొత్తగూడెం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ముందంజలో ఉన్నట్లు సమాచారం.

## ఈనెల 14న పాల్వంచ మండలంలో 36 గ్రామపంచాయతీలకు ఎన్నికలు

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు రెండు రోజుల్లో జరగనున్నాయి, పాల్వంచ మండలంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండే పాల్వంచ మండలంలో సార్వత్రిక ఎన్నికల తరహాలో అభ్యర్థుల గెలుపు కోసం వివిధ పార్టీల రాజకీయ నాయకులు విస్తృతంగా ప్రచారాలు చేశారు, మండలంలో 36 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగవలసి ఉండగా ఇందులో నాలుగు గ్రామపంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి, మండల పరిధిలోని పాండురంగపురం గ్రామపంచాయతీకి ఎస్టీ రిజర్వేషన్ ఉన్నప్పటికీ అభ్యర్థి లేకపోవడంతో ఆ గ్రామానికి ఎన్నికలు నిలిచిపోయాయి, ఇకపోతే 31 గ్రామపంచాయతీలకు ఈనెల 14న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులు గెలుపు కోసం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇప్పటికే చుక్క, ముక్క మద్యం, పంపిణీ చేసే కార్యక్రమంలో అభ్యర్థులు నిమగ్నమైనట్లు తెలుస్తోంది, ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు మూసి వేయనున్న కారణంగా ముందస్తుగానే మద్యం బాటిల్లను కొనుగోలు చేసి రహస్య ప్రదేశాలలో నిలువ చేస్తున్నట్లు సమాచారం, మద్యం చుక్క ముక్క తో పాటు కొంతమంది అభ్యర్థులు మండలంలో ఓటరుకు సుమారుగా 2000 ఇచ్చి ఓట్లు వేయాలని రహస్యంగా అభ్యర్థిస్తున్నట్లు సమాచారం, అభ్యర్థులు వారి గెలుపు కోసం పాల్వంచ మండలంలో వారు పడే పాట్లు అంతా ఇంతా కాదని చెప్పవచ్చు, మొత్తానికి పాల్వంచ మండలంలో చలికాలంలో కూడా ఎన్నికలు వేడి పుట్టిస్తున్నాయి, ఎన్నికల నేపథ్యంలో పోటీలలో ఉండే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయం కానీ ఇతర నిబంధనలు పాటించకుండా రెవెన్యూ ,పోలీస్, ఎన్నికల అధికారులకు కూడా తెలియకుండా అభ్యర్థులు ఎన్నికల ఉల్లంఘన కు పాల్పడుతున్నట్లు సమాచారం, ఇంకా రెండు రోజుల్లో దరఖాస్తుండగా ఇప్పటికే కొంతమంది అభ్యర్థులు గెలుపు తమదే అంటూ మండలాలలో సంబరాలు కూడా జరుపుకుంటున్నారు మండలంలో సిపిఐ డిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లు పొతులు లేకుండా వేరువేరుగా పోటీ చేస్తుండడంతో అభ్యర్థులు గెలుపు కోసం ఆయా పార్టీల కార్యకర్తలు గత కొన్ని రోజుల నుండి విశ్వచమంగా ప్రచారం నిర్వహించారు, అభ్యర్థులు మాత్రం గెలుపు తమదే అంటూ ఆశల ఊహల్లో ఊగిసలాడుతున్న అభ్యర్థుల గెలుపు భవితవ్యాలు మరికొన్ని రోజులలో ఫలితాలు రూపంలో గెలవాలని ఉన్నాయి, గ్రామపంచాయతీ ఎన్నికలు మండలంలో సజావుగా నిర్వహించేందుకు రెవెన్యూ ,పోలీస్, ఎన్నికల అధికారులు ఇప్పటికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు, రెండు రోజుల్లో జరగనున్న ఎన్నికలు సందర్భంగా సంబంధిత అధికారులు మద్యం డబ్బు పంపిణీ అరికట్టాల్సి ఉంది




## సింగరేణి డే వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి...)

డిపార్ట్మెంట్స్ వారు సింగరేణి దినోత్సవ వేడుకల సంధర్భముగా ప్రకాశం స్టేడియం నందు ఏర్పాటు చేయబోయే స్టాల్స్ , ఇతర ఏర్పాట్ల గురించి డిపార్ట్మెంట్ల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే సింగరేణి దినోత్సవ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు బి.సీతారామమ్, ఏసిఎంఓ ఎం.ఉష,ఏజిఎం(ఈ&ఎం)ఎస్.వి.మురళీధర రావు, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, వై.వి.ఎల్.వరప్రసాద్, డిజిఎం (సేఫ్టీ) వివిఎస్ఆర్ శాస్త్రి, డిజిఎం (ఈ&ఎం) వర్క్ షాప్ ఎం.రాజ శేఖర్, డిజిఎం(జియాలజీ) ఎం.రాజ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సెన్, డిజిఎం(ఐటి) ఎం.శ్రీనివాస రావు, మేనేజర్(ఫారెస్ట్రీ) ఆర్.బి.డేవిడ్ అభిలాష్, సంబంధిత డిపార్ట్మెంట్ ల అధికారులు పాల్గొన్నారు.

## కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)

క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో తేదీ.16.12.2025 నుండి 18.11.2025 వరకు నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము, క్రికెట్ పిచ్, పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అందుకు కావలసిన సివిల్ మ్యాన్ పవర్ గూర్చి , క్రీడాకారులతో చర్చించడం జరిగింది. ఈ కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో తేదీ.16.12.2025 నుండి 18.11.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని తేదీ.16.12.2025న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 1.కొత్తగూడెం &కార్పొరేట్, 2. ఇల్లందు & మణుగూరు, 3.భూపాలపల్లి, 4. రామగుండం రీజియన్, 5.శ్రీరాంపూర్, 6. బెల్లంపల్లి & మందమర్రి ఆరు టీం లు కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొంటారని ఈ టోర్నమెంట్ లో గెలిచిన టీం కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ లెవెల్ టోర్నమెంట్ కు సెలెక్ట్ చేయడం జరుగుతుందని పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ , డివై పిఎం జి. హరీష్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, క్రికెట్ కెప్టెన్ సిహెచ్ సాగర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటు సమాజ సేవా.. అటు ప్రజా సేవా

- ఎందరో పేదలకు చేతనైన సాయం
- మాజీ వార్డు సభ్యుడిగా తనదైన ముద్ర
- ప్రజల మదిలో సుస్థిర స్థానం
- ఎమ్మెల్యే కోరం సహకారంతో ఎంతో అభివృద్ధి
- ప్రజల ఆశీర్వాదాలతో మరోమారు పోటీకి సిద్ధం





**ఇల్లందు, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:** ప్రస్తుత సమాజంలో తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు ఏమైపోతే నాకేంటి నేను మాత్రం గెలిచాను కదా అనుకునే రోజుల్లో తనకు ఓట్లు వేసి గెలిపించిన వారందరికీ అండగా నిలుస్తున్నాడు మాజీ, ప్రస్తుత వార్డు మెంబర్ పోటీదారుడు వల్లాల రంజిత్. వల్లాల రంజిత్ అటు సమాజసేవ చేయడంతో పాటు ఇటు ప్రజాసేవలో తనదైన ముద్ర వేసుకున్నాడు. పలానా వారు ఆపదలో ఉన్నారని తన దృష్టికి వస్తే నేనున్నానని వారికి తన చేతనైన సాయం చేయడంతో పాటు భరోసా కల్పించడం వల్ల రంజిత్ నైజం. గతంలో బాలాజీ నగర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా మాజీ జడ్పీ చైర్మన్, ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో తన వార్డు పరిధిలో సుమారుగా రూ. 1.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను పూర్తి చేయడం జరిగింది. ప్రజల దీవెనలు, ఎమ్మెల్యే కోరం ఆశీస్సులతో ఈ నెల 17న జరగనున్న ఎన్నికల్లో మరోమారు ఘనవిజయం సాధిస్తానని వల్లాల రంజిత్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. ముఖ్యంగా తాను కష్టపడి వచ్చిన దాంట్లో ఎక్కువ శాతం పేదలకు సాయం చేస్తున్నానని అంటున్నాడు. కరోనా కష్టకాలంలో ఎందరికో తన వంతుగా ఆర్థిక సాయం, నిత్యవసర వస్తువులు అందించాడు. ముఖ్యంగా ఇండ్లు లేని వారికి తన వంతు సాయం, ఇంట్లో ఆడపిల్ల పెండ్లి చేస్తే తన ఇంట్లో పెళ్లిలా ముందుండి అన్ని తానే అయి చూసుకోవడం జరుగుతుంది. పేదరికంతో ఉంటూ చదువు పై శ్రద్ధ ఉన్న విద్యార్థులకు స్కూల్ బుక్స్ తో పాటు ఫీజులు సైతం చెల్లించడం ఆయన మంచితనానికి నిదర్శనం. వల్లాల రంజితులాంటి సమాజసేవ చేసే వారు రాజకీయాల్లో ఉంటే పేదలకు న్యాయం చేయడంతో పాటు అండగా ఉంటారని ఆ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో మరోసారి గణ విజయం సాధిస్తానని ప్రజల సహకారం, దీవెనలు తనకు మెండుగా ఉన్నాయని అవే తనకు శ్రీరామరక్ష అని పేర్కొంటున్నాడు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పంచాయితీతో పాటు తన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిత్యం వారి సమస్యలు పరిష్కరించడంతోపాటు వారి కష్టాల్లో పాలుపంచుకుంటానని స్పష్టం చేస్తున్నాడు. ప్రజా దీవెనలు ఉంటేనే అవి సాధ్యమవుతాయని అంటున్నాడు.

## భద్రాచలంలో ముమ్మరంగా సాగుతున్న ముక్కోటి ఏర్పాట్లు



**భద్రాచలం, డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముక్కోటి మహోత్సవాలకు సంబంధించిన పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నెల 20 నుంచి ముక్కోటి అధ్యయనోత్సవాలు ప్రారంభం కానుండగా ఇందుకోసం సుమారు రూ.120 కోట్ల బడ్జెట్ తో పనులు సాగుతునాన్యి. ఇందులో రూ.80 లక్షలతో ఇంజనీరింగు పనులు చేపడుతున్నారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం, భద్రుని కోవెల, చిత్రకూట మండపం వద్ద తడికెల పందిళ్లు వేసే పనులు పూర్తయ్యాయి. అలాగే విగ్రహాలకు రంగులు వేసే పనులు సైతం పూర్తవుతున్నాయి. మరో పది రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అధికారులు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

## అభివృద్ధి నా ఆశయం

- ప్రజల నమ్మకం నా బలం : యువ నాయకుడు మడివి నాగేంద్రబాబు
- బ్యాటు గుర్తుకే ఓటు వేసి గెలిపించగలరు





**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 11, ప్రజా జ్యోతి:** పెంట్లం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మడివి నాగేంద్రబాబు గ్రామ ప్రజలను కలుసుకుంటూ అభివృద్ధి పట్ల తన సంకల్పాన్ని వివరించారు. గ్రామ అభివృద్ధి కోసం పారదర్శక పరిపాలనను అమలు చేస్తానని, ప్రతి సమస్యకు తక్షణమే స్పందించే విధానం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. పెంట్లం పంచాయతీని విభిన్న రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రజలతో కలిసి పథకాలు రూపొందిస్తానని వివరించారు. అంగన్వాడీ కేంద్రా లు, స్కూల్స్, పీహెచ్సీ, పశువైద్య కేంద్రం వంటి ప్రజా ఉపయోగ భవనాలకు అవసరమైన మరమ్మత్తులు, కొత్త పనులు చేపట్టేందుకు నిధులు తెప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి వీధికి సీసీ రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్, సెంట్రల్ లై టింగ్ ఏర్పాటు చేసి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తానని చెప్పా రు. తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు ఏ ర్పా టు చేస్తానని తెలిపారు. ఎండాకాలంలో పశువులకు నీరు అందేలా నీటి తొ ట్లు నిర్మిస్తానని, రైతులకు అవసరమైన సహాయం గ్రామ స్థాయిలో అందిస్తాన ని పేర్కొన్నారు. అర్హులైనవారందరికీ పింఛన్లు అందేలా పనిచేస్తానని, ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణం, మరుగుదొడ్లు వంటి అవసరమైన పనులు వేగంగా చేస్తానని తెలిపారు. వారసత్వ భూముల పట్టాపాస్ పుస్తకాల సమస్యలను పరిష్కరించేందుకు పూర్తి సహాయాన్ని అందిస్తానని చెప్పారు. తన తల్లి మడివి లక్ష్మీ కూ డా ప్రజా సేవలో నిలిచిన వ్యక్తి కావడంతో, సేవ తనకు వారసత్వంగా వచ్చిన వి లువ అని నాగేంద్రబాబు గుర్తుచేశారు. గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్‌గా నాకు ఒక అవకాశం ఇస్తే, పెంట్లం గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపుతాను అని యువ నాయకుడు మడివి నాగేంద్రబాబు చెప్పారు.

## పెద్దమ్మతల్లికి వైభవంగా 108 సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ (టౌన్), డిసెంబర్ 11(ప్రజా జ్యోతి):** పాల్వంచ మండలం కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం అమ్మవారికి అత్యంత వైభవంగా 108 సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కా ర్యక్రమంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతి, మంత్రపుష్పం, నివేదనలు ఘనంగా జరిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు పెద్దమ్మతల్లి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**ఈ నెల 14 నుంచి 16 వరకు పెద్దమ్మగుడిలో పవిత్రోత్సవాలు...**

దేవాలయ పవిత్రత, భక్తుల శ్రేయస్సు కోసం ఈ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు పెద్దమ్మగుడిలో పవిత్రోత్సవాలు జరుగనున్నాయని ఆలయ పాలక మండలి ప్రకటించింది. మార్గశిర మాస పర్వదినాల సందర్భంగా బహుళ దశమి నుండి ద్వాదశి వరకు ప్రతిదినం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ పవిత్రోత్సవాలను ఖమ్మం జిల్లా ఋత్వికుల బృందం, ఎ.ఎన్.కె. సంతోష్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరపనున్నారు. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థాన అధికారులు ఆహ్వానించారు.

## నాగార్జున గెలుపుకై ముమ్మర ప్రచారం

**ఇల్లందు, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని మిట్టపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోతు నాగార్జున ను గెలిపించాలని కోరుతూ గురువారం పంచాయతీ ఎన్నికల ఇంచార్జ్ భోళ్ల సూర్యం ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాగార్జునను ఆదరించాలని, ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి



**ఇల్లందు, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:** గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా జరిగేలా సహకరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను కోరారు. గురువారం మండలంలోని సీతానగరం గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని కోరారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా సాగుతాయని పేర్కొన్నారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని స్పష్టం చేశారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. ముఖ్యంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు, సమావేశాలకు గాని అనుమతి లేదని, గమనించి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్సై సమ్మి రెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పూనెం కవిత గెలుపుకై ఇంటింటి ప్రచారం



**ఇల్లందు, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:** మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీ సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూనెం కవిత ను గెలిపించాలని గురువారం కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత గత పంచాయితీ సర్పంచ్ గా పూనెం కవిత పంచాయితీని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, మరో మారు పూనెం కవితను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పంచాయతీ ప్రజలు అలోచించి పూనెం కవితను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్, నాయకులు జాఫర్, ఎట్టి హరికృష్ణ, సా మ్రాట్, వడ్ల శ్రీను, పూనెం మధు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.